
# నైజం

-శైలజామిత్ర



**కళ్ళల్లో నీళ్ళు నిండుకోగా పమిట చెంగుతో కన్నీళ్ళొత్తుకుంటూ అటూ ఇటూ చూసింది వాసంతి. ఆ చూపులో తననెవరైనా చూస్తున్నారా? అనే సందేహం ఉంది. ముప్ఫై ఏళ్ళు వచ్చినా ఇంకా పెళ్ళి కాలేదని అంతా జాలిగా శబ్దాలు చేస్తారనే భయం ఉంది. “అంతా నా ఖర్మ” అనే ఎప్పటిలానే మాట మళ్ళీ వినాల్సి వస్తుందేమోననే అనుమానమూ ఉంది.**

* * *

ఛీ ఛీ.. వెధవ జన్మ.. ఇది పుట్టి ఏం ఉద్ధరిస్తోంది? అనుకున్నంతా అయ్యింది. వీధిలోంచి వస్తూ తండ్రి శేషయ్య అనేశాడు. ఆ మాట తను అనుకున్నట్లే పక్క వాటాలవాళ్ళు విన్నారని “పాపం” అంటూ శబ్దాలు చేశారు. బియ్యంలోని రాళ్ళు వేరు చేస్తున్న తల్లి శారదమ్మ కూడా వింది.

తానెలా జరగకూడదు అనుకుందో అదే జరిగేసరికి కళ్ళనీళ్ళ పర్యంతం అయ్యింది వాసంతి. పదేళ్ళుగా తండ్రి నోట ఈ మాట వింటూనే ఉంది. “ఈయన నాకన్న తండ్రేనా?” అనే అనుమానం వస్తూనే ఉంది. మౌనంగా రోదించడం వాసంతికి ఒక విధంగా అలవాటయిపోయింది.

“శేషూ! కన్న కూతుర్ని అనాల్సిన మాటలురా అవి? ఏం? అమ్మాయిని చదువుకోనీరా అంటే దాని ముఖానికి చదువేంటని పదో తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చినా ఆపేశావు. పైగా పెళ్ళి చేస్తానని అన్నావు. పోనీ చేశావా అంటే అదీ లేదు. ముందుకు వెళుతున్న కాలం పరిస్థితులు తెలిసి దాన్ని ఎందుకూ పనికిరాకుండా మూలగా కూర్చోబెట్టావు. ఇన్ని తప్పులు నువ్వు చేసి పసిదాన్ని దాన్ని ఆడిపోసుకుంటేవేంట్రా వెధవా. పోనీ దాని నుదుటున ఏం రాసిపెట్టి ఉందో అదే జరుగుతుంది. ఈ లోపు మాటలు మీరితేమాత్రం నేను ఊరు కోను.” అంది గయ్యిన లేస్తూ శేషు తల్లి శారదమ్మ.

“ఆ! సరేలే. నువ్వూరికే దాన్ని వెనకేసుకు రాకు. ఆ మాత్రం నాకు తెలియదా ఏం? నేనేం దానికి సంబంధాలు చూడటం లేదా? ఒక్కో జాతకం అంతే. పుట్టినప్పటి నుండి కన్నవాళ్ళని “పెళ్ళయితే, కట్టుకున్నవాడ్ని ఏడ్పించటం తప్ప వాళ్ళకు ఏం తెలియదు” కండువా దులుపుతూ శేషయ్య అన్నాడు.

“నోర్ముయ్! ఇక ఎక్కువగా

మాట్లాడితే నీతో మాట్లాడేది నా చెయ్యి. చూశా దుష్ట సంబంధాలు. ఒకడు భార్య చచ్చినోడయితే మరొకడు వయసుపైబడ్డవాడు. ఇంకా చెపితే అంగవైకల్యం ఉన్నవాళ్ళు.. ఇలాంటివేగా తమరు కష్టపడి తెచ్చే సంబంధాలు. అయినా ఒకళ్ళ జాతకాల్ని అంచనా వేసే ముందు పెళ్ళాం పోగానే వేరెవర్నో ఉంచుకొని· దాని వెంట తిరుగుతున్న నీ జాతకం చివరికి ఏమవుతుందో తెలుసుకో. పైగా సంధ్య మహా ఇల్లాలు. అది నిన్నేడిపించిందా? నువ్వే దాన్ని ఏడిపించి ఏడిపించీ చంపలేదూ? నువ్వు నా కొడుకు అని చెప్పుకోవాలంటే నాకు ఎంతో సిగ్గుగా ఉందిరా" అంటూ బాధపడుతున్న వాసంతి ఉన్నవైపున నడిచింది ఓదార్చడానికి.

బామ్మగార్ని చూసిన వాసంతికి, ఒక్కసారిగా దుఃఖం పెల్లుబుకింది. ఆ దృశ్యం చూసి చలించిపోయిన శారదమ్మ " ఊరుకో తల్లీ ఊరుకో ఇంకా ఇలాంటివి చూస్తూ నేనుండలేనమ్మా.. నేనుండి ఇలా జరుగుతుంటే తట్టుకోలేకపోతున్నానమ్మా. అదే నీకూ తల్లి ఉంటే ఆ బరువు బాధ్యతలు తనే చూసుకునేది. అంతా నా ఖర్మ" అంటూ దగ్గరకు చేర్చుకుంది ప్రేమగా.

"బామ్మా! నేను దురదృష్టవంతురాలినా? మీ అందరికీ నా వల్లనేకదా బాధంతా?" అంది వెక్కిళ్ళుపెడుతూ.

"పిచ్చిపిల్లా! ఈ ప్రపంచంలో ఎవరూ దురదృష్టవంతులు కారురా! మనుషులమైన మనకు మనమే సృష్టించుకున్న తారతమ్యాలు. అంతే. ఎవరివల్లా ఎవరూ బాధపడరు. ఎవరి ఖర్మ వారిది వసూ! పెళ్ళి అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే కానీ జీవితం అంటేనే పెళ్ళి కాదు. ఇప్పుడేమయిందని? నీకు పెళ్ళి కుదరటం లేదు. అందుకని బాధపడితే అవుతుందా? బాధపడేవారిని బాధపెట్టడం అనేది సమాజ లక్షణం. ఇక మీ నాన్న విషయం అంటావా? ప్రపంచంలో మీ నాన్నలాంటివాళ్ళు కోకొల్లలు. ప్రస్తుతం మనం ఆలోచించాల్సింది ఎవరినో ఒకరిని పెళ్ళి చేసుకొని బాధలుపడటం కోసం కాదు. నీకు నువ్వే జీవితంలో స్థిరపడటం కోసం.."

"మరి నేనేం చెయ్యాలి బామ్మా?"

"నీకు టైలరింగ్‌వచ్చుగా"

"ఆ కొద్దిగా" అంది.

"ఆ కోర్సు కంప్లీట్ చెయ్యి. రేపే మొదలుపెట్టు. ఒక విద్య అనేది చేతిలో ఉంటే నీకింతగా అధైర్యం ఉండదు. దానికి తోడు నీకు కాలక్షేపంగా కూడా ఉంటుంది. ఏమంటావు?" అంది తల నిమురుతూ..

"మరి నాన్న" అంది వాసంతి భయంగా.


"ఏమంటాడు..ఇప్పుడేమేంటాడో అప్పుడూ అదే అంటాడు. నువ్వు నిన్ను కాదనుకొని నీ పని నువ్వు చేసుకో. అంతే అరచీ అరచీ కొన్నాళ్ళకి నువ్వు నీయంతటి దానివయ్యాక, వాడే ఊరుకుంటాడు. ఇలా నేచెప్పానని నువ్వు చెయ్యటంకాదు నీ యంతట నువ్వే పట్టుదలగా నిర్ణయించుకోవాలి. సరేనా? అయ్యో నా మతి మండ స్టవ్వుమీద పాలు పెట్టి

## నర్తనశాలలో మాధురీదీక్షిత్?

బాలకృష్ణ హీరోగా చేస్తున్న 'నర్తనశాల' సినిమాలో ఊర్వశిగా మాధురీదీక్షిత్ నటించే అవకాశముందని తెలుస్తోంది. ఈ సినిమాలో పలువురు సీనియర్ హీరోయిన్లు నటించే అవకాశముందని వినిపిస్తున్నా, ఇంకా ఎవ్వరూ సెలెక్ట్ కాలేదని చెబుతున్నారు. అయితే సౌందర్య, మాధురీదీక్షిత్‌లు ఈ సినిమాలో నటించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని హైదరాబాద్ గుసగుసలు.




# ప్రియదత్త పాఠకులకు ఉగాది పర్వదిన విశేషకానుక



రోజు రోజూ, ప్రియదత్త పాఠకులు పత్రికలో వస్తున్న మార్పులు చూసి ఆనందంతో ఉత్తరాలు రాస్తున్నారు. మా అభిమాన పాఠకుల కోసం వివిధరకాల నూతన శీర్షికలు, బహుమతుల పథకాలు ప్రవేశపెట్టాం. ఈ కార్యక్రమంలో భాగంగా

'తారణ ఉగాది' సంచికను విశేష సంచికగా రూపొందిస్తున్నాము. ఈ సంచికతో "తారణనామ సంవత్సర ఉగాది పంచాంగం" ఉచితకానుకగా అందజేస్తున్నాము.

ప్రముఖ పంచాంగకర్త స్వర్గీయ తంగిరాల పూర్ణయ్య సిద్ధాంతిగారి పౌత్రులు

శ్రీ తంగిరాల సత్య శ్రీనివాస సిద్ధాంతిగారు రూపొందించిన పంచాంగం ప్రియదత్త ఉగాది ప్రత్యేకసంచికతో పాటు అందజేస్తున్నాము.

**ఈ చక్కని అవకాశం జారవిడువకండి.**

**ముందుగానే మీ కాపీని ఏజెంటుద్వారా బుక్ చేసుకోండి.**

100% AYURVEDIC PRODUCT

గ్యాస్‌ట్రబుల్‌తో బాధపడుతున్నారా?
మలబద్ధకము తో
ఇబ్బంది పడుతున్నారా ?
కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి
సంబంధించిన వ్యాధులకు అనేక
సంవత్సరముల నుండి
ప్రయోగములు చేసి చంద్రికా వారిచే
తయారుచేయబడినటువంటి
అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు

క్యాప్‌జైమ్
చూర్ణము




జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము,
ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక
రకములైనటువంటి అతి ఉత్తమమైన
ఆయుర్వేద మూలికలతో తయారు చేయబడినది.

ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన
ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు

మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.
పార్కురోడ్, విజయవాడ - 1. ఫోన్ : 2424133.

మర్చిపోయానే" అంటూ మెల్లగా వంటింటివైపు దారి తీసింది శారదమ్మ.

* * *

కడుపు నిండా భోంచేసి ఉయ్యాల బల్లపై ఊగుతూ కిళ్ళీ నములుతూ "రాణీ రాణీ" అంటూ చిన్నగా అరిచాడనే చెప్పాలి శేషయ్య.

"వస్తున్నా బాబుగారూ" అంటూ తడిచేతిని కొంగుతో తుడుచుకుంటూ ఒక్క ఉదుటున వచ్చింది రాణి.

"ఎప్పుడూ పిలవకుండానే నే వెళ్ళేదాకా నా దగ్గరే ఉండేదానివి ఈ రోజు నన్నిక్కడ కూర్చోబెట్టి నువ్వు లోపల దాక్కున్నావేం?" అరిచాడు శేషయ్య.

"అది కాదండి. ఈ రోజు మా నాన్నగారి ఆబ్దీకం. నేనేం చెయ్యలేకపోయినా ఏదో కాస్సేపు దీపం పెట్టి తలుచుకుంటాను."

"అది మంచిదేలే. తల్లీ తండ్రిని గుర్తుంచుకోవడం మంచి మనసున్నవారి లక్షణం" అన్నాడు భుజంమీదున్న కండువా ఒకసారి తీసి దులుపుతూ శేషయ్య.

"ఎందుకు గుర్తుంచుకోవాలండి! మీ రన్నట్లు నాకు మంచి మనసుంది కాబట్టే తల్చుకుంటున్నాను. లేకుంటే నాకు మా నాన్న చేసిన అన్యాయాన్ని తల్చుకుంటే అసలు అలాంటి తండ్రి ఎందుకు? అనిపిస్తుంది" అంది రాణి విసుగుగాముఖం పెట్టి.

"అదేమిటే కన్న తండ్రి నీకు అన్యాయం చేశాడా? ఏమో నమ్మశక్యం కావటం లేదు" ఆశ్చర్యంగా అన్నాడు శేషయ్య.

"మీరేకాదండి ఎవ్వరూ నమ్మరు. కానీ నా మాట నిజం. మేం ముగ్గురు అక్కాచెల్లెళ్ళం. ముందు ఇద్దరి తర్వాత నేను. అంటే ఆఖరిదాన్నన్నమాట. నాకు చదువులేదు. అలాగని తెలివిలేనిదాన్ని కాదు. ఆడపిల్లకు అంతకంటే చదువు ఎందుకని పదో తరగతిలో మాన్పించారు. పెళ్ళిచేసేద్దాం అని అడ్డగోలు వెధవల్ని. అంటే అవిటివాళ్ళనీ, భార్య చనిపోయి పిల్లలున్న రెండో పెళ్ళివాడ్ని వరసగా తెచ్చారు. నాకు నచ్చలేదు. అయినా ప్రతిరోజూ ఏదో ఒకవిధంగా సాధించుకు తినేవారు. ఆ వచ్చిన సంబంధాలలో ఏదో ఒకటి కుదరకపోతుందా అని మానాన్న ఆశకు తగ్గట్లే రెండుకాళ్ళు లేనివాడు కుదిరాడు. నాతో ఏమాత్రం సంబంధం లేకుండా పెళ్ళి తారీఖు నిర్ణయించారు. నాకు మాత్రం జీవితంపై విరక్తి కలిగింది. నేనేం పాపం చేశాను. వీళ్ళ కడుపున పుట్టడమేగా నే చేసిన పాపం? ఛీ బ్రతికి జీవితాంతం బాధపడేకంటే చావటం మేలని నిర్ణయించుకొని పక్కనే ఉన్న నీళ్ళలో దూకాను. తర్వాత ఏమయిందో ఏంటో కళ్ళు తెరిచేసరికి అపరిచితుల ఇంట్లో ఉన్నాను. ఇంటికి వెళదామంటే నేనెవరితోనో లేచిపోయాననే ఆలోచనతో వాళ్ళు ఇల్లు ఖాళీచేసి వేరే ఊరు వెళ్ళారని తెలిసింది. దిక్కులేక వాళ్ళ ఇంట్లోనే



## అభివందనం

కన్యాకుమారిలో
సూర్యోదయ దృశ్యం
కాశ్మీరంలో సుందర ప్రకృతిసౌందర్యం...!
వెన్నెల కాంతిలో తాజ్‌మహల్ అపురూపం
పవిత్ర నదీతీరాలు ఆహ్లాదభరితం..!
పుణ్యక్షేత్రాలలో లభించు ఆధ్యాత్మికానందం
అజంతా ఎల్లోరాల శిల్పకళలు అనిర్వచనీయం..!
సంగీత సాహిత్యాలకు ఇది ఓ ఆనంద నిలయం
విభిన్న మతాలవారి సహజీవనం.. అది మన
సంస్కృతీ సంప్రదాయాలకు శుభ సంకేతం..!
వేదాలకు పుట్టినిల్లు మన భరతవర్షం..
అహింస శాంతి మార్గాలే మనందరి ధ్యేయం...!
సరిహద్దుల్లో ఉగ్రవాదుల సంచారం..
వీరజవానుల విజయవిహారం అభినందనీయం..!
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యువతకు అమూల్యం..
అణుశాస్త్ర విజ్ఞానం విశ్వశాంతికే అంకితం..!
పరిశ్రమలు నేడు అవిశ్రాంత కృషికి నిదర్శనం..
వ్యవసాయరంగం అధికోత్పత్తికి పునరంకితం..!
గౌతమబుద్ధుని జీవితం కావాలి అందరికీ ఆదర్శం.
గాంధీజీ శాంతి సందేశం సదా చిరస్మరణీయం..!
ఇది మన జన్మభూమి. ఇది మన కర్మభూమి..
భారతావనిలో జన్మించటం మన అదృష్టం..
భరతమాతా! అందుకో మా 'అభివందనం'...!!

**- తంగెళ్ళ పాండురంగశర్మ**

పనిమనిషిగా చేరాను. ఒకరోజు ఆ ఇంటి యజమాని నా కథంతా విని జాలిపడ్డట్లే పడి నా జీవితాన్ని నాశనం చేశాడు. ఆ తర్వాత ఆయన కాలం చేశారు. ఆ ఇంట్లోవాళ్ళు నన్ను ఇంట్లోంచి వెళ్ళగొట్టారు. అప్పటినుండి ఇలా మీలాంటివాళ్ళ పంచన చేరి బతుకు నెట్టుకొస్తున్నా" ఇప్పుడు చెప్పండి? నేను మా నాన్నను క్షమించాలా?" అనే ప్రశ్న సూటిగా శేషయ్య గుండెలకే తాకింది.

"శేషయ్యగారూ' అలా ఉండిపోయారేం టండీ! నేనేమయినా తప్పుగా మాట్లాడా నాండి?" అంది చేతిపై చేయి వేస్తూ రాణి.

"లే లేదు రాణీ! నీ బాధ నువ్వు చెప్పుకున్నావు. ఇందులో తప్పేముంది? నాకే విషయం అర్థం చేసుకున్న రాణి మరి "ఆ రోజు.. మీ అమ్మాయికో సంబంధం చెప్పాను ఆ వివరాలు ఇవ్వనా" అడిగింది మెల్లగా.

ఉలిక్కిపడ్డ శేషయ్య ఇక దాచేది ఏమీ లేదని గ్రహించి "సరే ఇవ్వు. అదిసరే నీకు ఈ సంబంధం వివరాలు ఎలా తెలుసు?" ఆరాతీశాడు.

"ఓ అదా మీ అనుమానం నాకు అర్థం అయ్యింది. నేను మీకు ఎలా చేరికో అలానే ఆ అబ్బాయి తండ్రి కూడా"

ఆ మాట వినగానే "ఛీ ఛీ పాడు సంబంధం నాకొద్దు" అన్నాడు అసహ్యంగా ముఖం పెట్టి శేషయ్య.

"మరి మీరూ నా దగ్గరకు వచ్చేవారేగా... ముఖంలోని కళ, ఆనందం మునుపెన్నడూ చూసి ఎరగడు. ప్రస్తుతం అదే కావాలి శేషయ్యకు.

నాన్నా వెళ్ళొస్తా అంటూ చెబుతున్న వాసంతిని ఎంతో ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు. ఇక బామ్మ కళ్ళు కన్నీటి కొలనులే అయ్యాయి కొడుకులోని మార్పుకు. ఈ జన్మకు ఇది చాలు అని సంబరపడింది. మెడలో ఉన్న ఒకే ఒక్క చైను వాసంతి మెడలో వేసింది ప్రేమతో. ఇక నాకేం కావాలమ్మా అంటూ.

* * *

రకరకాల స్వీట్లతో, పూలతో తన ఇంట్లోకి వచ్చిన బామ్మను చూసి ఆశ్చర్యపోయింది రాణి.

## కథలు రాయాలని వుందా?

**నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.**

**ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.**

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఎటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి. లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు. కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటిపేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**
**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది.

మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షిక'కు అని రాయడం మరవకండి.

\- ఎడిటర్

**'బ్రతుకు బుగ్గిచేసిన సారా' అన్న అంశం ప్రాతిపదికగా రచన చేయాలి.**

ఏదో తలనొప్పిగా ఉంది. నేను ఇంటికి వెళ్ళొస్తాను" అన్నాడు లేస్తూ.

"అదేంటండీ తలనొప్పయితే నేనే ప్రేమగా అమృతాంజనం రాస్తానుగా. ఇంటికెళ్ళి పెళ్ళికాని కూతురు, దానికి పెళ్ళెప్పుడు చేస్తావని నిలదీసే మీ అమ్మగారు మరింత తలనొప్పికి కారణం అవుతారేమో! పాపిష్టిదాన్ని మీరు ఎంతో అలిసిపోయి నా దగ్గరకు వస్తే నా బాధలు చెప్పి మిమ్మల్ని బాధపెట్టాను. ఉండండి వేడిగా పాలు తెస్తాను. అమృతాంజనం రాస్తాను" అంటూ బలవంతంగా ఉయ్యాల బల్లపై కూర్చోపెట్టబోయింది.

"నన్ను ఆపకు రాణీ మనసేం బాగోలేదు" అన్నాడు శేషయ్య.

ఈ విషయం తెలిస్తే వాళ్ళు" అని పూర్తిచేసే లోపే..

"వద్దు వద్దు అంతపని చేయకు. నా కూతురు భవిష్యత్తు పాడుచేయకు. వాళ్ళ అబ్బాయి మంచివాడేగా? అది చాలు" అన్నాడు కంగారుగా శేషయ్య.

"అలాగైతే కట్నం ఎక్కువే ఇవ్వాల్సి ఉంటుంది" అంది మెల్లగా రాణి.

"అయితే అయింది. అవసరం అయితే నా ఇల్లు అమ్మేస్తాను" అంటూ చరచరా బయటకు దారితీశాడు శేషయ్య.

* * *

పెళ్ళికూతురుగా వాసంతిని చూసి ఆనందంతో తబ్బిబ్బు అయ్యాడు. ఆ "ఇవన్నీ నాకెందుకు బామ్మగారూ" అంది ఆశ్చర్యంగా.

"అలా అనకమ్మా నా బాధ విని నీ తెలివితో నా మనవరాలి జీవితాన్ని నిలబెట్టేవు. ముందు నువ్వే తినాలి" అంటూ నోటికి అందించి. "నువ్వేం పరాయిదానివి కాదు. నువ్వూ నా మనవరాలివే.. ఇక ముందు నేనే మీ ఇంటికి వస్తూంటా" అంటూ దగ్గరగా చేర్చుకుంది ఏ సంబంధం లేకున్నా వాత్సల్యంతో.

అంతా చూసిన శేషయ్య ఒకవైపు తన ప్రవర్తనకు సిగ్గు.. తనలో మార్పు తెచ్చిన రాణిపై తెలియని అభిమానం కలిగింది. ఆడవారిని తక్కువగా అంచనావేసిన తన నైజం బయటపడింది. *